# పార్లమెంటరీ ఆర్థిక కమిటీ సభ్యులుగా ఎంపీ నామ నాగేశ్వరరావు నియామకం



**ఖమ్మం, సెప్టెంబర్ 23(మనం బ్యూరో):** పార్లమెంటరీ ఆర్థిక కమిటీ సభ్యులుగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. 2023 –2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నియామకం జరిగినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పలు ఆర్థిక అంశాలపై నామ ఆర్థిక కమిటీకి ఇచ్చే విలువైన సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని ఆదేశాల్లో తెలిపారు. లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ప్రాతినిధ్యం ఉన్న ఈ ఆర్థిక కమిటీలో ఎంపీ నామ నాగేశ్వరరావు సేవలు ఎంతో కీలకంగా ఉంటాయి. నామ నియామకం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభి లాషులు హర్షం వ్యక్తం చేశారు. నామ నాగేశ్వరరావును ఆశీర్వదించి, అభినందించారు.




మనం

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం । 24 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 11


# పేదోడి సొంతింటి కల సాకారం

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

గృహలక్ష్మి పథక మంజూరు






**ఖమ్మం, సెప్టెంబరు 23(మనం బ్యూరో):** ప్రతి పేదవానికి స్వంత ఇంటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నగరంలోని 5,7,9,10,11,12, 20,32,37,38,47 డివిజన్లలోని లబ్దిదారులకు జీవో 58 క్రింద పట్టాలు, ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాల్లో 2020 నాటికి నివాసం ఉంటున్న పేదలకు జీవో 58 క్రింద ఆధీనంలో ఉన్న ఇంటి స్థలంపై వారికే పూర్తి హక్కులు కల్పించి, నిశ్చింతగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. అదేవిధంగా ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు గృహలక్ష్మి పథకానికి రూపకల్పన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నివాస ధృవ పత్రాల ఆధారంగా మీ సేవ ద్వారా దరఖాస్తు సమర్పించిన అర్హులందరికి క్షేత్రపరిశీలన చేసి పారదర్శకంగా మొదటి విడతగా 3 వేల 2 వందల 53 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవారికి స్వంత ఇల్లు ఉండాలనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సంకల్పంతో పట్టణంలో ఇప్పటికే 2 వేల మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. స్వంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే స్తోమత లేని వారికి ఆర్థిక చేయూత నందించేందుకు గృహలక్ష్మి పథకం క్రింద మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు నియోజకవర్గానికి 3 వేల మంది చొప్పున జిల్లాలో 15 వేల 5 వందల మంది లబ్ధిదారులకు మూడు విడతలుగా బేస్మెంట్, స్లాబ్ లెవల్, నిర్మాణం పూర్తి దశలలో ఒక్కో లక్ష రూపాయల చొప్పున మూడు లక్షలు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అదనంగా మరో వేయి గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేశారని, దీంతో నియోజకవర్గంలో 4 వేల ఇండ్లు గృహలక్ష్మి క్రింద మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. నగరంలోని ఇప్పటికి 2లో..

# వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించండి

## అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం : ఎంఎల్ఏ ఈటెల రాజేందర్



**మణుగూరు, సెప్టెంబర్ 23 (మనం న్యూస్) :** వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించండి, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని హుజురాబాద్ ఎంఎల్ఏ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని స్థానిక గిరిజన భవన్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తొలిత పినపాక నియోజకవర్గం బిజెపి నాయకులు అందరూ కలిసి మెయిన్ రోడ్ నందు ర్యాలీ నిర్వహించారు. తదుపరి బోనం ఎత్తి సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన వెలిగించారు. నియోజకవర్గం బిజెపి నాయకులు మణుగూరు మండల అధ్యక్షుడు పున్నమ్ బిక్షపతి ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని సీఎం కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు. రైతుబంధు పేరుతో అధిక భూమి ఉన్న వారికి కూడా రైతుబంధు ఇవ్వడం సరికాదని కౌలు రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇక టెన్షన్ విషయానికొస్తే ఒక ఇంట్లో ఒకరికి పెన్షన్ ఇవ్వడం కేసీఆర్ కి సాధ్యమని మా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య పెన్షన్ ఒకే ఇంట్లో ఇద్దరికి పెన్షన్ ఇస్తామని తెలియజేశారు. కేసీఆర్ 10 సంవత్సరాలలో వారి కుటుంబం బాగు పడిందే తప్ప ప్రజలకు చేసిన మంచి కనబడటం లేదని, ప్రజలందరూ కేసీఆర్ మాయమాటలు నమ్మకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తి ఏజెన్సీ నియోజకవర్గలలో కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని వచ్చే 2లో..

# ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టండి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి) :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్ర సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ మిని సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ లెవల్ స్యాండ్ కమిటీ సమావేశంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా చేపట్టవలసిన చర్యలపై మైన్స్, ఆర్అండ్బి, ఇరిగేషన్, టిఎస్యండిసి, మున్సిపల్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్, రెవెన్యూ, అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గోదావరి, కిన్నెరసాని నదులకు సంబంధించి మండలాల్లో నిర్వహించ బడుచున్న ఇసుక రీచ్ల ద్వారా జిల్లాలో ఇసుక రవాణాకు రెవెన్యూ శాఖ గుర్తించిన వాహనాల ద్వారనే ఇసుక ర్యాంపుల నుండి నియమ నిబంధనల కనుగనణంగా నిర్మాణాలకు ఇసుకను విక్రయించాలన్నారు. జిల్లాలో గల ఇసుక రీచ్లలో ఇసుక లభ్యత, నిల్వలపై తణిఖీలు చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఎట్టి పరిస్థితులలో ఇసుక అక్రమ రవాణా జరుగరాదని, ఆ దిశగా పోలీసు, మైనింగ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని 2లో..

# మణిపూర్ మరణ హోమంతో దేశ సమగ్రతకు ముప్పు

## –ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె.యస్ లక్ష్మణరావు
## –మనువాదన్ని పాతరేయడానికి ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి
## –మాజీ ఎమ్మెల్సీ ఏపీ న్యాయ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ రావు
## మణిపూర్ ఘటనపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్




**ఖమ్మం, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డివైఎఫ్ఐ)ఖమ్మం జిల్లా కమిటీ అధ్యర్యంలో 'మణిపూర్ మారణకాండ-దేశ రాజకీయ ముఖచిత్రం'నిర్వహించిన ఈ సెమినార్ కు జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ప్రధాన వక్తగా సమాజక, రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె.యస్ లక్ష్మణరావు మాట్లాడుతూ బిజెపి,ఆర్ఎస్ఎస్ మతోన్మాదా నుండి దేశాన్ని రక్షించుకోవటం మనందరి భాధ్యతగా ఉండాలి.ఎందుకంటే ఒకే జాతి, ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే పాలసీ, ఒకే మతం అంటూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ రాజ్యాంగ మూలసూత్రాల పై మెరుపు దాడులు చేస్తుంది.దానిలో భాగమే మణిపూర్ లో జరుగుతున్న హింస అన్నారు.-మణిపూర్ మరణ హోమంతో దేశ సమగ్రతకు ముప్పు తెచ్చిన మోడీ,బీజేపీ విధానాలపై ప్రజలు ఉద్యమించాలని ఆయన పిలునిచ్చారు.ఈ సందర్భంగా బిగ్ టి.వి ఎడిటర్ ఇన్ చీఫ్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మణిపూర్ లో ఉన్న నాగ కుకీలు నివసిస్తున్న ప్రాంతంలో ప్రకృతి సంపదను ఘనులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నమే ఈ హింస అన్నారు.మాజీ ఝజూఛి, జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ కుల,మతాలను రాజకీయలోకి జోపించి బీజేపీ, మోడీ మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న. నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ, మోడీ మతోన్మాద రాజకీయాలు దేశంలో పరాకాష్టకు చేరుకున్నాయని అందరు తీవ్రంగా ప్రతిగటించడానికి సిద్ధ పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా యూ.సి.యస్.ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు గుడిబండ్ల.దీపక్ గారు, రైతు సంఘం జిల్లా నాయకులు బండి. రమేష్, డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దిన్, యంగ్ ఉమెన్ రాష్ట్ర కన్వీనర్ రోషనీ ఖాన్,ప్రముఖ విద్యావేత్తలు ఐవి.రమణారావు, రవి మారుతి, డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులు చింతల.రమేష్, శీలం. వీరబాబు, సత్తెనపల్లి. నరేష్,భూక్యా. ఉపేందర్ నాయక్, కూరపాటి. శ్రీను, కె. సుజాత,బట్టు.రాజు, దిండు. మంగపతి, బొడ్డు. మధు, గువ్మ. ముత్తరావు, కనపర్తి. గిరి, రావులపటి.నాగరాజు, బడా.శబాష్ రెడ్డి, శ్యామ్ పాల్గొన్నారు.

# గ్రూప్ – 1అభ్యర్థులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

## – పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 23(మనం బ్యూరో) :** గ్రూప్-1 పరీక్షల రద్దు నేపద్యంలో అభ్యర్థులు అధైర్యపడకుండా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ తెలంగాణ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధుల ధనదాహం కారణంగా నిరుద్యోగ యువత గోస పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ 2022లో ఇచ్చిన 91వేల ఉద్యోగాల భర్తీ హామీ సంవత్సరం దాటినా అమలుకాలేదని విమర్శించారు. ఎట్టకేలకు గ్రూప్-1 పరీక్షలు పెట్టగా సుమారు 3లక్షల 80వేల మంది అభ్యర్థులు హాజరైతే బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అవి రద్దు కావడం జరిగిందన్నారు. లక్షలు వెచ్చించి కోచింగ్ లు తీసుకుని పరీక్షలు రాసిన అభ్యర్థుల జీవితాలు రోడ్డున పడే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. యువతీ, యువకులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మీ అందరి దీవెనలతో అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలను ఏడాది కాలంలోనే భర్తీ చేస్తుందని హామీ ఇచ్చారు.



# మాజీమంత్రి తుమ్మలని కలిసిన అనుచరులు

**ఖమ్మం, సెప్టెంబర్ 23(మనం బ్యూరో) :** మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావను హైదరాబాద్‌లో ఆయన ముఖ్య అనుచరులు శనివారం కలిశారు. వి వెంకటాయ పాలెం ఎంపిటిసి యర్రగర్ల హనుమంతరావు, ఖమ్మం నగర నాయకులు షేక్ షరీఫ్, మాజీ డైరెక్టర్ షేక్ బడే సాహెబ్, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మందడపు రవీందర్, కందగట్ల రాజేందర్ లు కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. తామంతా మీ వెంటే ఉంటామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత తుమ్మల నాగేశ్వరరావు ఏ పార్టీలో ఉన్న, నిస్వార్థంగా జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. రానున్న రోజుల్లో తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి జరుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరూ తుమ్మల వెంటే ఉన్నారని, ప్రజల ఆశీస్సులు ఉన్న మహానేత రానున్న ఎన్నికల్లో గెలిచి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పలు మండపాల వద్ద అన్నదానం ప్రారంభించిన సుడా ఛైర్మన్



**ఖమ్మం, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** ఖమ్మం నగరం లోని 5 వ డివిజన్ వేణుగోపాల్ నగర్, 41 వ డివిజన్ జమ్మి బండ, నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ, శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ, శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ గారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తొట్టి కొమరయ్య ఉమ రాణి,మేకల సుగుణ రావు,సైదులు,లగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సుధాకర్, రవి, రామ రావు,కృష్ణ,నవీన్,తంబు కౌశిక్, అరుణ్, కంటు,దీపు, యుగెందర్, సాయినాథ్,ప్రవీణ్,సాయి మరియు గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

2 వేల డబల్ బెడ్ రూమ్ లు రూ. 120 కోట్లతో, రూ. 120 కోట్లు గృహాలక్ష్మి పథకానికి, మొత్తంగా రూ. 240 కోట్లు ప్రభుత్వం అందజేసిందని ఆయన అన్నారు. జీవో 58 క్రింద నగరంలో దాదాపు 5 వేల మంది పేదలకు ఇండ్ల స్థల పట్టాలు ఇస్తున్నట్లు ఇట్టి స్థలం ధర రూ. 250 కోట్లకు తక్కువ ఉండదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఒక్క ఖమ్మం నగరంలోని ఇండ్లు, ఇండ్ల స్థలాలకు రూ. 500 కోట్లు అందించిందని ఆయన అన్నారు. గృహాలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రతి అర్హులైన పేదవారికి పథక లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ఐటి, పురపాలన శాఖ మంత్రి కే. తారకరామారావు ఈ నెల 30న జిల్లాలో పర్యటించి, రూ. 1266 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేయనున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం వుంటున్నవారికి జీవో 58 ఒక వరప్రసాదమని అన్నారు. తర తరాలుగా ఉంటున్న ఇప్పటివరకు ఆ స్థలంపై హక్కు లేక, ఏ రోజు తమ స్థలం పోతుందో అని భయంగా వుండేవారన్నారు. అట్టి వారి స్థితిగతులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి హక్కు కల్పించాలనే సంకల్పంతో జీవో 58 క్రింద రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించిందన్నారు. ప్రతి లబ్ధిదారుని వద్దకు వెళ్లి, విచారణ చేసి, లబ్ధిదారులచే దరఖాస్తు చేయించి వారికి పట్టా వచ్చేలా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహాశీల్దార్లు కృషి చేసినట్లు, ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపట్టినట్లు తెలిపారు. జీవో 58 అమలులో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని, గృహాలక్ష్మి పథక మంజూరులు లబ్దిదారులకు అందజేయడం జిల్లాలోనే ప్రారంభం అయినట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో 315 మందికి జీవో 58 పట్టాలు, 215 మందికి గృహాలక్ష్మి పథక మంజూరు ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఏఎంసి చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహాశీల్దారు స్వామి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. కెసిఆర్ బంగారు తెలంగాణ అని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్నారు తప్ప ఆ మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు బిజెపిని గెలిపిస్తే అసలు బంగారు తెలంగాణ ను అభివృద్ధి చేస్తానని చెప్పి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాకు మాట ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బిజెపి నాయకులు సభ అధ్యక్షులు పున్నం బిక్షపతి పినపాక అసెంబ్లీ కన్వీనర్ ముఖ్య అతిథి ఈటల రాజేందర్ ఎమ్మెల్యే హుజురాబాద్, అతిథులు గరికపాటి మోహన్రావు మాజి ఎంపీ, చాడా సురేష్ రెడ్డి మాజీ ఎంపీ, కూన శ్రీశైలం గౌడ్ మాజీ ఎమ్మెల్యే, రాజా యాదవ్ , భద్రాద్రి జిల్లా ఇన్చార్జి రుక్మారావు, అజ్మీర కృష్ణవేణి నాయక్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,జంపన సీతారామరాజు ,ముసుకు శ్రీనివాసరెడ్డి ,పుల్లారావు జాడి దేవేంద్ర వరప్రసాద్ , బుక్యా సీతారాం నాయక్, ఎడ్లపల్లి శ్రీనివాస్, సోమ సుందర్ ,ఏనుగుల వెంకటరెడ్డి ,ఈసాల వెంకటేశ్వర్లు, మెరుగు రవీంద్రనాథ్ ,ముఖ్య దివ్యశ్రీ బాలు నాయక్, బిజ్జం శ్రీనివాసరెడ్డి ,పార్లమెంట్ విస్తారక్ శ్రీనివాసచారి, అసెంబ్లీ విస్తరణ చిర్ర సరస్వతి, దాట్ల రామచందర్, రామచంద్ర ముత్యాల వెంకటేశ్వర్లు, బత్తుల రామకృష్ణ, శ్రీరామ్ చంద్రయ్య, యానం వెంకటేశ్వర్లు, మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ .మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ. తదితర లు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను..

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ సూచించారు. ఒకే కూపన్ ద్వారా ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నియంత్రించాలని అందుకు గాను చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సి.సి కెమోరాల నిఘాతో వాహనాల తణిఖీ జరగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పరంగా జరిగే నిర్మాణ పనులైన సి.సి రోడ్లు, డబుల్ బెడ్రూమ్ గృహాలు, చిన్న తరహా కట్టడాలకు స్థానిక అవసరాలకు ఇసుక కొరత ఏర్పడకూడదని కలెక్టర్ అన్నారు. అక్రమ రవాణా జరిపే వాహనాలపై జరిమానాలను విధించాలని, వాహనాలకు నిర్దేశించిన సమయాన్ని ఖచ్చితంగా పాటించాలని ప్రధానంగా రాత్రివేళలు ఇసుక రవాణాను పూర్తిగా కట్టడి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు జి.పి.ఎస్ విధానాన్ని అమలుపర్చడం ద్వారా ఇసుక అక్రమరవాణాను పూర్తిగా నియంత్రించ గలుగుతామని అందుకు గాను అవసరమైన చర్యలను చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా జిల్లాలో అక్రమ మట్టి తవ్వకాలపై కూడా నిఘా పెంచాలని, ప్రభుత్వ స్థలాలు ఉన్న గుట్టలను తహాశీల్దార్లచే గుర్తించి అక్రమ మట్టి త్రవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అదికారి, జిల్లా పంచాయితీ అదికారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కలెక్టరేట్ పరిపాలన అధికారి, మైనింగ్ ఏ.డి , ఆర్.అండ్.బి, పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు మండలాల తహాశీల్దార్లు, ఎస్.హెచ్.ఓలు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# 'ప్రియదర్శిని'లో ఘనంగా కెరీర్ అవేర్నెస్ ప్రోగ్రామ్

## నేర్పు చూపిస్తే నేరుగా ఉపాధి




**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** మండలంలోని ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ అధ్వర్యంలో మొదటి సంవత్సర విద్యార్థినులకు కెరీర్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ను నేడు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టాస్క్ రిసోర్స్ పర్సన్ బాలు ప్రవరాఖ్య అతిధిగా హాజరు అయ్యారు. సామర్థ్యం ఉంటే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని దానిని సాధించడం కోసం విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు లక్ష్య సాధన కోసం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తు కోసం కావలసిన మెళుకువలు, నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం మొదలగు వాటి గురించి నేర్పటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని టాస్క్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రిసోర్స్ పర్సన్ బాలు ప్రవరాఖ్య తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు గారు మాట్లాడుతూ మంచి కళాశాలను ఎన్నుకోవటం అంటే మంచి అధ్యాపకులు, లాబ్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రణాళిక బద్దమైన అకడమిక్ ప్రోగ్రామ్, కళాశాల ఎన్విరాన్మెంట్, కళాశాల వనరులు విద్యార్థులు భవిష్యత్తు నిర్మించడం లో ముఖ్య పాత్ర పోషిస్తుందని, అదే విధంగా విద్యార్థులు కళాశాలకు ప్రతిరోజు హాజరు కావడం వల్ల వారికున్న సమస్యలను నెరవేర్చుకోవడం జరుగుతుందని, కెరీర్ అవగాహన మొదలగు కార్యక్రమాలు విద్యార్థులకు వారి విద్యా మరియు వృత్తిపరమైన ఎంపికల ఆధారంగా సరైన కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడంలో సహాయపడుతుందని ప్రారంభ దశ లోనే కెరీర్ అవగాహన విద్యార్థులకు చాలా అవసరం ఎందుకంటే ఇది వారి కెరీర్కు సమర్థవంతమైన మార్గంలో సిద్ధం కావడానికి వీలు కల్పిస్తుందని, కెరీర్ అభివృద్ధిపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుందని మరియు విద్యార్థులు తమ ముందున్న వాస్తవికత కోసం సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు టాస్క్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలను కళాశాల చైర్మన్ తెలిపారు. అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల విద్యా జీవితాన్ని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ద్వారా నిర్మించుకోగలుగుతామని దానికి మార్గదర్శకంగా ఇటువంటి అవగాహన సదస్సులను ఉపయోగపడతాయని అన్నారు..కాలం చాలా విలువైనదని చదువుకు సంబంధించి వాయిదా పద్దతి ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు..కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ గారు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీపై అధ్యయనం చేయాలని, కెరీర్ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రారంభించడం, ఆ ప్రయోజనాలతో సమకాలీకరించడంలో మీ కెరీర్ మార్గంలో ఎంపికలు చేయడంలో మీకు సహాయపడుతుందని. మంచి ప్రణాళికను ఎంచుకోవడం ద్వారా దీర్ఘకాలంలో మీరు ఎక్కడ ఉండాలో నిర్ణయిస్తుందని తెలిపారు. ముఖ్యంగా నేటి యువతరం పరిశోధనలపై, నైపుణ్యం మరియు జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉద్యోగ అవకాశాలు మరియు మార్కెట్ దృశ్యాలను అర్థం చేసుకుంటు ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి మన్మోహన్ తివారి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మరియు మొదటి సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ లో దయాకర్ రెడ్డి పర్యటన

## – వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు : విరాళాలు అందజేత



**ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారితో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు దయాకర్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో వారి వెంట పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, గోనె భుజంగ రెడ్డి, కె. చంద్రశేఖర్, మెండె వెంకటేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, బైరు హరినాథ్ బాబు, కన్నెటి వెంకన్న, బోడా వెంకన్న, భద్రకాళి, గునగంటి రమేష్, మురళి తదితరులు ఉన్నారు.

# నేలకొండపల్లిలో ప్రసాద రెడ్డి పర్యటన

## – వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

## – విరాళాలు అందజేత



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి నేలకొండపల్లి మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటి ప్రసాద రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో ప్రసాద రెడ్డి వెంట పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్, పగిళ్ల పృధ్వి, పుల్లమ్మ, రామకృష్ణ, జాన్ రెడ్డి, శ్రీనాథ్, మామిడి వెంకన్న, చిలకల సీత, మధు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ కు ఎన్నికల భయం పట్టుకుంది

## అభివృద్ధి చేసి ఉంటే ప్రాధేయపడే అవకాశం ఉండేది కాదు గా

## ఇప్పటికైనా హామీలపై దృష్టి పెట్టండి : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం, సెప్టెంబర్ 23(మనం బ్యూరో) :** బీఆర్ ఎస్ కు ఎన్నికల భయం పట్టుకుందని హామీలు అమలు చేసి ఉంటే ఇంత ప్రాధేయ పడే అవకాశం ఉండేది కాదు గా అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఎద్దేవా చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకాలతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు. ప్రజలు తొమ్మిధి ఏండ్లు గా బిఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారని ఇచిన్న ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని కాంగ్రెస్ ప్రకటించిన ప్రతి డిక్లరేషన్ ను ఖచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం ఖ్కిఇఇ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో ఏ ఒక్క వర్గం వారు కూడా సంతోషంగా లేరని అన్నారు. అన్ని రంగాల ఉద్యోగులు రోడ్డు కు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్ లకు కూడా చేసిన పనులకు డబ్బులు రాక వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కులాల పేరుతో మతాల పేరుతో రాజకీయం చేస్తూ తొమ్మిదిన్నర ఏండ్లు కాలం ఏళ్ళదిసారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు గుర్తు చేసుకొని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..ప్రజాదరణ తట్టుకోలేక కాంగ్రెస్ పై విషం చిమ్మే ప్రయత్నాలు మానుకోవాలని ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, జిల్లా కిసాన్ నాయకులు కొంటేముక్కల నాగేశ్రరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, నగర మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ భాయ్, రియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్ వాడీలకు న్యాయం చేస్తాం

## – పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** ప్రజల ఆశీస్సులు, దీవెనలతో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అంగన్ వాడీలకు న్యాయం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి పేర్కొన్నారు. అంగన్ వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రమాద భీమా రూ. 5 లక్షలు చెల్లించాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పాలేరు నియోజకవర్గ అంగన్ వాడీలకు కాంగ్రెస్ పార్టీ తరపున బేబి స్వర్ణకుమారి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 12 రోజులగా అంగన్ వాడీలు సమ్మె చేసున్నా బీఆర్ఎస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని ఆరోపించారు. అంగన్ వాడీల డిమాండ్లన్ని న్యాయబద్దంగానే ఉన్నాయని వాటన్నింటిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చిత్తశుద్ధితో పరిష్కరించి చూపెడతామని హామీ ఇచ్చారు.

# టిడిపి 9వ రోజు రిలే నిరాహార దీక్షలు



**ఖమ్మం, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే–నిరాహార దీక్షలు శనివారం 9వ జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి చుండూరు రాజేశ్వరి, టియన్.టియుసీ నాయకులు వెంకటనారాయణ, మందపల్లి రజిని, కామ అనిత, కూచిపూడి జై, నాగండ్ల లక్ష్మణ్, కన్నేటి పృద్వీ, బోయిన వెంకన్న, నున్నా తాజుద్దీన్, అకారపు క్రిష్ణవేణి పద్మనాబుల నారాయణరావు, సారధి రామ్మోహన్ రావు, గంగ వరపు అనంతకుమార్, నల్లమోతు సత్యనారాయణరావు, దూళిపాళ్ల నాగేశ్వరరావు, కర్నాటి అశ్వనీ కుమార్, మువ్వాపాపారావు, అనంతరామయ్య, పాల్గొన్నారు.

# ట్రైకార్,గృహ లక్ష్మి లబ్ధిదారులకు న్యాయం చేయాలి

... అక్రమ అరెస్టులను ఖండించండి ....గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గూగులోత్ సురేష్ నాయక్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** అర్హులైన గృహలక్ష్మి, ట్రైకార్ లబ్ధిదారులైన గిరిజన ప్రజలకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ నాయకులను అర్ధరాత్రి తిరుమలాయపాలెం మండలం పోలీసులు అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్ కీ తరలించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గూగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ట్రై కార్ గృహలక్ష్మి పథకాలను అర్హులైన ప్రతి గిరిజనులకు ఇవ్వాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ట్రైకార్ నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గిరిజన గ్రామంలో సేవలాల్ మహారాజు విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేసి సేవాలాల్ జయంతిని అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వారి వెంట కూసుమంచి మండల అధ్యక్షులు ధరావత్ వెంకన్న నాయక్, మండల



# ప్రజాశాంతి పార్టీ మధిర కోఆర్డినేటర్ గా కొప్పుల శ్రీనివాసరావు నియామకం

**మధిర, సెప్టెంబర్ 23(మనం న్యూస్):** ప్రజాశాంతి పార్టీ మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ గా కొప్పుల శ్రీనివాసరావును నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ పగడాల వెంకటేశ్వరరావు శనివారం మధిర లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పు కోసం ప్రజాశాంతి పార్టీకే ఓటు వేయాల్సిందిగా కోరారు. మధిర నియోజకవర్గతో పాటుగా రాష్ట్రంలోని వివిధ పార్టీలకు చెందిన వారు ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ పాల్ తో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలలో ప్రజాశాంతి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు, అభ్యర్థుల నిర్ణయం పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ చేయనున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం క్యూ మల్లన్న, ఎన్టీవీ సర్వేల్లో ప్రజాశాంతి పార్టీకే ప్రజల మద్దతు ఉందని, బీసీ ముఖ్యమంత్రిగా, ఎస్సీ ఉపముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజాశాంతి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు బహుజనలంతా ఏకతాటిపైకి వచ్చి ఓటేయాలని కోరారు. ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు, ఇల్లు లేని వారికి సొంత ఇల్లు నిర్మాణం, రైతులకు చేయూత పథకాలు లభిస్తాయని తెలిపారు. ప్రజాశాంతి పార్టీ వారసత్వ , మతతత్వ పార్టీ కాదని, 190 దేశాలకు శాంతిదూతగా ఉన్న పాల్ హైదరాబాదుకు ఎన్నో ఐటి కంపెనీలను తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు కృషి చేసిన నిజం ఎవరికీ తెలియదు అని అన్నారు. ప్రజాశాంతి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే పేద బలుగబడిన వర్గాల రైతు ప్రభుత్వంగా పిఏ పాల్ కృషి చేస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అభివృద్ధికి, మార్పుకు ప్రజాశాంతి పార్టీని గెలిపించవలసిందిగా పగడాల వెంకటేశ్వరరావు కోరారు.



# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు ఆవుల రాంబాబు ను సన్మానించిన మల్లు నందిని

**మధిర, సెప్టెంబర్ 23(మనం న్యూస్):** మధిర మండలం దేశినేనిపాలెం గ్రామ వాస్తవ్యులు ఆవుల రాంబాబు ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరు మాత్రమే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకున్న సందర్భంగా శనివారం దేశినేనిపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ మన ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరు మాత్రమే అది కూడా మన మధిర నుండి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం మన మధిరకే గర్వకారణం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూమాటి నర్సిరెడ్డి , మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి ,ఎంపీటీసీ ఆవుల తులసమ్మ, వైస్ సర్పంచ్ పరిటాల రామకృష్ణ, తూమాటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆవులు శ్రీనివాసరావు ,ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎర్రగుంట రమేష్ ఆదిమూల శ్రీనివాస్, సంగయ్య ,చక్రి ,శ్రీ రామ్ గణేష్ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు అభినందన

వివి విద్యాలయం కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 23(మనం న్యూస్):**వి వి విద్యాలయం చదువుకొని వివిధ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించినటువంటి విద్యార్థులు వేముల వేదశ్రీ తండ్రి నరసింహారావు, సురభి కాలేజ్ సిద్దిపేట నందు సీటు సాధించడం జరిగింది, గార్లపాటి భావన తండ్రి జి వి ఆర్ ప్రసాద్ ఖమ్మం మమతా మెడికల్ కాలేజీ నందు సీటు సాధించడం జరిగింది, కట్టా సుహాస్ తండ్రి కట్ట శివాజీ విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ నందు సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా వి వి విద్యాలయం స్కూల్ కారస్పాండంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ విద్యార్థిని విద్యార్థులను అభినదించారు.



## సదరం సర్టిఫికెట్లకు ఆన్లైన్ బుకింగ్ కోసం పడిగాపులు

**.. కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల ఇజ్రాయిల్**




**తిరువమలాయపాలెం, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** సదరం సర్టిఫికెట్ల కోసం ఆన్లైన్ బుకింగ్ కోసం వికలాంగులు పడిగాపులు కాస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా ఇంత ముందులాగా నెలకి ఒక నియోజకవర్గం పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, ఎంఆర్పిఎస్ ఎంఎస్ పి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి చింతిరాల నాగభూషణం డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వికలాంగులకు సదరం ఆన్లైన్ బుకింగ్ చేసుకునేలా ప్రతి గ్రామపంచాయతీ సెక్రటరీలకు ఇన్ఫామ్ చేసి వారికి తెలియజేస్తే గ్రామంలో టమకా(దండోరా) వేయిస్తారని తెలిపారు. పది వారాలు తిరిగినా గాని ఆన్లైన్ కానటువంటి పరిస్థితుల్లో వికలాంగులు ఇబ్బంది పడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చొరవ తీసుకొని వికలాంగులకు న్యాయం చేయాలని కోరారు.

## బుచ్చమ్మకు నివాళులర్పించిన విజయబాయి



**ఏన్కూరు, సెప్టెంబర్ 23(మనం న్యూస్):** మండల పరిధిలోని గంగుల నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు తల్లి ముక్తి బుచ్చమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుచ్చమ్మ మృతికి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాదరావు, నల్లమల శివకుమార్, గిద్దగిరి సత్యనారాయణ, గుగులోతు శోభన్, మల్లయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు

**...ఉత్తర్వులను సండ్రకు అందచేసిన మంత్రులు కేటీఆర్, మహ్మద్ అలీ**



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ నుండి 5 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్ర జీవో నెం.727 ద్వారా జారీ చేసిన ప్రభుత్వం ఉత్తర్వులను ఐటి, పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ , హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అందుకున్నారు. అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ పట్ల హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ప్రారంభోత్సవాలకు విచ్చేయాలని మంత్రి కేటీఆర్ కి హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ కి ఆహ్వానం పలికారు.

# అంతరాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

**..రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలు.. ..సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో చట్ట వ్యతిరేక కార్యకాలాపాలకు చెక్ పెట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ సూచించారు. రానున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అధ్యక్షతన అంతర్రాష్ట్ర , జిల్లా సరిహద్దు పోలీసు అధికారులతో సత్తుపల్లి మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్ లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, బోగస్ ఓటర్లు, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించాలని. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించారు. గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని నియంత్రించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా సరహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల



కమిషన్ నిబంధనల మేరకు చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో విజయవాడ రూరల్ డిసిపి అజీతా, ఏలూరు అడిషనల్ ఎస్పీ భాస్కరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓఎస్డి సాయి మనోహర్, అడిషనల్ డీసీపీ కె ఆర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రామానుజనం, గణేష్, ప్రసన్నకుమార్, రహిమాన్, ఇంటెలిజెన్సీ అధికారులు జిల్లా సరిహద్దు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సాయిస్ఫూర్తి'లో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ, మూడవ, నాలుగవ సంవత్సరం అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రపంచ మారకద్రవ్యాల నిషేధం, మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన సదస్సును పోలీస్ శాఖ, కళాశాల ఎన్ యస్ యస్ యూనిట్, కళాశాల యాజమాన్యం వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీపి విష్ణు యస్ వారియర్, కల్లూరు ఏసీపీ బి.రామానుజం , సత్తుపల్లి సిఐ మోహన్ బాబు , సత్తుపల్లి రూరల్ సిఐ సిహెచ్.హనోక్ పాల్గొని ప్రసంగించారు. సిపి విష్ణు యస్ వారియర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం చట్టరీత్యా నేరమని వీటిని వాడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. కళాశాలలో విద్యార్థులు వీటిపై అవగాహన లేక వీటి వాడకంపై మక్కువ చూపుతున్నారని గ్రామీణ ప్రాంతంలో వీటిపై సరైన అవగాహన లేనప్పటికీ స్నేహితులు, బంధువులు, ఇతర పరిచయస్తుల ద్వారా విద్యార్థులు మాదకద్రవ్యాలపై ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఇలా ఆకర్షితులవడం తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా వారి తల్లిదండ్రులపై పడి వారి కుటుంబం మొత్తం విచ్ఛిన్నం అవుతుందని చెప్పారు. విద్యార్థిగా టెక్నాలజీ నేర్చుకోవడం మంచిదే కానీ మీ తెలివితేటలు మంచి పనులకు ఉపయోగించడం ద్వారా మీరు సమాజానికి మేలు చేసినవారవుతారని అన్నారు. కల్లూరు ఏసీపీ బి.రామానుజం మాట్లాడుతూ విద్యార్థి దశలోనే గొడవలకు, తగాదాలకు, సైబర్ నేరాలకు వెళ్ళవద్దని హితవుపలికారు. సత్తుపల్లి సిఐ మోహన్ బాబు మాట్లాడుతూ మీ జీవితాలు బాగుపడాలంటే మీ పేరు పోలీస్ స్టేషన్లో నమోదు కాకుండా చూసుకునే బాధ్యత మీపై ఉందని చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మీకు మంచి గౌరవం దక్కాలంటే మాదకద్రవ్యాలపై దూరంగా ఉంటూ విలువలతో కూడిన విద్య నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అధునాతన కంప్యూటింగ్ సామర్థ్యాలను అందించే స్మార్ట్ఫోన్లుగా అత్యంత విస్తృతంగా ఉపయోగించి సాంకేతికతలో విద్యార్థి టెక్నాలజీ పెరుగుదలకు మంచిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఆధునిక ప్రపంచంలో దాదాపు ప్రతీ విద్యార్థికి మొబైల్ ఫోన్లు



ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇవి ప్రస్తుత సమాజంలో ఒక తప్పనిసరి సాధనం అయింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్.చెన్నుపాటి.విజయకుమార్ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి, కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి(ఎస్ హెచ్) డాక్టర్: షేక్.మీరాసాహెబ్ ,అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బలుసుపాటి.సీతారాములు ,ఫ్యాకల్టీ మెంబర్స్,కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై జనసేన గొంతుక....

– సామాన్య ప్రజలకు అండగా ఉంటా... – డా:సంపత్ నాయక్

**ఏన్కూరు, సెప్టెంబర్ 23(మనం న్యూస్):** ప్రజా సమస్యల గొంతుకై జనసేన పార్టీ పోరాడుతుందని ఆ పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జ్, ఉస్మానియా ఉద్యమకారుడు డాక్టర్ సంపత్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్త మేడేపల్లి ఆదివాసీ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గోత్తి కోయల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోత్తి కోయలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ప్రజలు ఉన్నతంగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని, మంచి చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని, సంక్షేమానికి సామాన్య ప్రజలకు కొండంత దూరంలో ఉన్నారని, మారుమూల ప్రాంతాల్లో కనీస రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా వ్యవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి తరువాత ఇచ్చిన హామీలను నిలబెట్టకోలేదని ఆరోపించారు. ప్రజల సొంత ఇంటి కలను కలగానే మార్చేసిందని విమర్శించారు. వైరా నియోజకవర్గంలో పాలించిన, పాలిస్తున్న ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకొని, వారి బాగోగులే చూసుకుంటున్నారు అన్నారు. వైరా నియోజకవర్గంలో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ, బుజ్జిగాని సురేష్, జీవన్, దుర్గ అన్నమయ్య, రవి, అనిల్, పవన్, శ్రీకాంత్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అధిష్టానం అవకాశమిస్తే పాలేరులో పోటీకి సిద్ధం

**విలేకరుల సమావేశంలో రామసహాయం మాధవి రెడ్డి**



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** అధిష్టానం అవకాశమిస్తే పాలేరులో పోటీ చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పిండిప్రోలు గ్రామంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలు ఎంతో ఆసక్తి తో ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 కాంగ్రెస్ గ్యారంటీ సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇస్తే పాలేరు నుంచి పోటీకి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తన మామ రామ సహాయం భుజంగ రెడ్డి సుమారు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని, తుది శ్వాస విడిచే వరకు ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని ఆయన వారసత్వాన్ని పాటిస్తూ ఇప్పటికి తాము కూడా కాంగ్రెస్నే నమ్ముకున్నామని తెలిపారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పాలేరులో ఒక మహిళగా స్థానిక వారసురాలిగా ఉన్నానని అవకాశమిస్తే పాలేరుని గెలిపించి సోనియాగాంధీకి కానుక ఇస్తామని అన్నారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కొప్పుల మధుసూదన్ రెడ్డి మండల నాయకులు చామకూరి శ్రీనివాస్, ఉల్లోజు తిరుమలేష్, రావూరి యాకయ్య, టెంకటి నాగేశ్వరరావు చామకూరి నరసయ్య చల్లా వీరభద్రం దోడ్డ గురవయ్య, బాజా సత్యనారాయణ, నిరుడు లాజరస్, జాల కిరణ్, గుగులోతు వీరన్న, ఎస్.కె మదర్, పాల్గొన్నారు.

## సర్వేల పేరుతో దళితులను మోసం చేయొద్దు

**.. ప్రతి ఒక్కరికి దళిత బంధు ఇవ్వాలి**

**.. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్**



**తిరువులాయపాలెం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం లో అన్ని గ్రామాలలో దళిత బంధు పేరుతో సర్వే చేయడం జరిగిందని సర్వే చేసిన ప్రకారం అందరికీ దళిత బంధు అందించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కాకరవాయి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో వారు పాల్గొని మాట్లాడుతూ దళితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మోసం చేశారన్నారు. మళ్లీ అధికారంలోకి రావడం కోసం దళిత బంధు పేరుతో మరొకసారి దళితులను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. వెంటనే అర్హులైన దళితులందరికీ దళిత బంధు వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా గృహలక్ష్మి పథకం వర్తింపచేయాలని వారు అన్నారు, కాకరవాయి గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లను నిరుపయోగంగా వదిలేసినారని, డబుల్ బెడ్ రూమ్ లను పూర్తి చేయటంలో ప్రభుత్వ విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ గ్రామ కార్యదర్శి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మండల నాయకులు గడ్డం శ్రీనివాసరెడ్డి,అందం లింగయ్య, కొత్తపల్లి సత్యం, నల్లగట్టు ఈదయ, ఏనుగంటి సైదులు, యాదగిరి, కొత్తపల్లి శ్రీను, ఎలమంచి,నగేష్, పాల్గొన్నారు

# రాజకీయ వ్యవస్థను నాశనం చేస్తున్న కేసీఆర్

- బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- ప్రలోభాలు లేదా బెదిరింపులకు దిగడం కెసిఆర్ నైజం
- బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగుల ఆశలు గల్లంతు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (మనంప్రతినిధి):** గౌరవప్రదంగా ఉన్న రాజకీయ వ్యవస్థను సీఎం కేసీఆర్ నాశనం చేస్తున్నాడని బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఘాటుగా విమర్శించారు. శనివారం కొత్తగూడెం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డ్ మెంబర్, కార్పొరేటర్, ఎమ్మెల్యేలకు ఒక్కొక్క రేటు ఫిక్స్ చేసి డబ్బు సంచులతో కొనుగోలు చేయడంలో కేసీఆర్ నిమగ్నమయ్యాడని ఈటెల విమర్శించారు. గతంలో పార్టీలో అసంతృప్తులకు గురైన వారు రెబెల్స్ గా పోటీ చేసేవారని, కానీ నేడు పూటకు ఒక పార్టీ మారుతున్నారని, ఇలాంటి వారిని కెసిఆర్ ప్రోత్సహిస్తున్నాడని ఈటెల విమర్శించారు. నాయకులను ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టడం జీవితంలో సెటిల్ అయిపోతారని ఆశ చూపడం మాట వినని వారిని బెదిరింపులకు గురిచేస్తూ, కేసులు పెట్టి పోలీసులతో భయభ్రాంతులకు గురి చేయడం, రౌడీ సీట్లు ఓపెన్ చేసి లొంగదీసుకోవడం లాంటి పనులు సీఎం కేసీఆర్ చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు జరిపి జైలుకు కూడా వెళ్లిన సోమన్న ఇష్టం లేకుండానే పార్టీలోకి వెళుతున్నట్లు భావిస్తున్నానని ఈటెల తెలిపారు. వ్యక్తులను అష్టదిగ్బంధనానికి గురిచేసి వారిని భయపెట్టి పార్టీలోకి తీసుకోవడం లాంటి దుష్ట చర్యలకు పాల్పడుతున్నారని ఈటెల విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టులు చేయించడం, ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సైతం పోలీసులు భౌతికంగా దాడి చేసే అంత పని చేశారని , ఇలాంటి ఘటనలను చూస్తుంటే రాజకీయ వ్యవస్థను కెసిఆర్ పట్టిస్తున్నారని అర్థమవుతున్నట్లు ఈటెల తెలిపారు. దళిత బంధు పథకం హుజురాబాద్ ఎన్నికల్లోనే పుట్టిందని ఈటెల గుర్తు చేశారు.

**ధనిక రాష్ట్రమని గొప్పలు ....**

ధనిక రాష్ట్రమని గొప్పలు చెబుతున్న సీఎం కేసీఆర్ అప్పుల కోసం తిప్పలు పడుతున్నాడని, రైతులకు రైతుబంధు వేసేందుకు ఔటర్ రింగ్ రోడ్డు తాకట్టు పెట్టాడని, ఖజానా నింపుకునేందుకు లిక్కర్ షాపుల టెండర్లను రెండు నెలలు ముందుగానే నిర్వహించి వేలాది కోట్ల రూపాయలను తీసుకున్నాడని విమర్శించారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అయితే రాష్ట్ర పేదలకు స్వంత ఇండ్లు ఎందుకు కట్టించలేకపోయారని ఈటెల ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఇచ్చేందుకు వక్ఫ్ బోర్డు, అసైన్ భూములు అమ్ముతున్నారని ఈటెల ఆక్షేపించారు.

17 పోటీ పరీక్షల పేపర్ల లీక్ ...

తెలంగాణలో ఇప్పటివరకు 17 పోటీ పరీక్షల పేపర్ లీక్ అయ్యాయని, సంవత్సరాల తరబడి సాలీచాలని తిండితో నిరుద్యోగులు కష్టపడి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతుంటే 17 ప్రశ్నాపత్రాలను లీక్ చేసిన ఘనత కెసిఆర్ కే దక్కిందని, కెసిఆర్ కు నిరుద్యోగుల ఉసురు తగులుతుందని ఈటెల వ్యాఖ్యానించారు. తెలంగాణలో చదువుకుంటే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదని లీకైన ప్రశ్నాపత్రాలను కొనుక్కుంటేనే ఉద్యోగాలు వస్తున్నాయని ఈటెల వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికలలో కేసీఆర్ ను ఓడించకపోతే తెలంగాణలో సామాన్య ప్రజల మనుగడ కష్టతరంగా మారుతుందని ఈ విషయంపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ఈటెల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, బిఎంఎస్ నాయకులు మాధవ నాయక్ , బిజెపి జిల్లా ఇంచార్జ్ రుక్మారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె వి రంగాకిరణ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, ఉపాధ్యక్షులు గంధం నాగేంద్ర ప్రసాద్ గౌడ్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు , నాళ్ళ సుందర్, పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాస మహోత్సవాలు

## – గర్భిణీలకు బాలింతలకు పోషకాహారంపై కలెక్టర్ సూచనలు




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (మనంప్రతినిధి):** కొత్తగూడెం క్లబ్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాస మహోత్సవాలు జరిగాయి ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా హాజరయ్యారు. జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి అన్ని ప్రాజెక్టుల సిడిపిఓ లు , ఎసిడిపిఓలు, సూపర్వైజర్లు , అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లు అలాగే సిబ్బంది అందరూ కూడా హాజరైనారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు శ్రీమంతాలు, అలాగే పిల్ల తల్లులకు పోషకాహారం పంపిణీ మరియు కౌమార దశలో ఉన్న బాలికలకు రక్తహీనత పరీక్షలు కూడా చేపట్టారు. మహిళలు ఏ ఏ వయసుల్లో ఏ ఏ పోషకాహారాలు తీసుకోవాలి , కౌమార దశలో ఏ పోషకాహారం తీసుకోవాలి , గర్భిణిగా ఉన్నప్పుడు ఏ పోషకాహారం తీసుకోవాలి మరియు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి , ప్రసవానంతరం ఎటువంటి ఆహారం తీసుకోవాలి అలాగే తల్లిపాల ప్రత్యేకతను ఈ సందర్భంగా తెలియజేశారు. మన జిల్లా కలెక్టర్ స్వతహాగా డాక్టర్ కావడం వల్ల మరింత ఎక్కువగా గర్భిణీలకు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారు తెలియజేశారు. మరియు బాధ్యతలు తీసుకున్న కొద్ది రోజుల్లోనే జిల్లా వ్యాప్తంగా ఒక పెద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా సంక్షేమ అధికారిని విజేతను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాగే శాఖ ను మరింతగా అభివృద్ధి చేసే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ విద్యాలత , సోషల్ వెల్ఫేర్ డిడి అనసూయ ,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సులోచన రాణి , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ కుసుమ కుమారి మరియు అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు , ఏసీడీపీఓ లు, సూపర్వైజర్స్ అందరూ పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**ప్రిన్సిపాల్ మట్ట దేవజ్యోతి**



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** మానసిక ఉల్లాసం తో పాటు విద్యపై ఏకగ్రత పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మట్ట దేవజ్యోతి అన్నారు. ప్రతి ఒక్కరూ విద్య తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. సత్తుపల్లి మండల స్థాయి క్రీడలు మండలంలోని సదాశివుని పాలెం గ్రామ పంచాయతీ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచి వాలీబాల్ పోటీలో మొదటి బహుమతి ఖో ఖో క్రీడల్లో రెండవ బహుమతి, అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం విభాగంలో మొదటి బహుమతి, మూడవ బహుమతి అదేవిధంగా షాట్ పుట్ లో మొదటి రెండు బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులు తర్వాత జరగబోయే జోనల్ క్రీడల్లో జిల్లా, రాష్ట్రస్థాయి లో జరిగే క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, పిడీ శేషు, పి ఈ టీ నాగుల్ మీరా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఐటీడీఏకు కదిలిన వలస ఆదివాసీలు



**కరకగూడెం సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** తమ సమస్యల పరిష్కారానికి సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఐటీడీఏకు కరకగూడెం మండలం నుండి పలు ఆదివాసి గ్రామాలు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు మాట్లాడుతూ ఛత్తీస్ఘడ్ నుండి బ్రతుకుతెరువు కోసం వచ్చి రెండు దశాబ్దాలకు పైబడి స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని బ్రతుకుతున్న వలస ఆదివాసి గూడేలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గ్రామాల్లో విద్యుత్తు, అంతర్గత రోడ్లు, మిషన్ భగీరథ త్రాగునీరు, విద్యా, వైద్యం లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. వీరికి కులం సర్టిఫికెట్లు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి కళ్యాణ లక్ష్మి గృహలక్ష్మి పథకాలకు అర్హులుగా గుర్తించాలని, సంబంధిత డిమాండ్లతో ఐటీడీఏ పిఓకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కనితి రాము నాయకులు మడివి లక్ష్మయ్య, మడకం చందు, పోడియం లక్ష్మయ్య, కనితి సుందరయ్య, తాటి దేవయ్య, ముచకి సిద్దు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు పాల్గొన్నారు

## తహశీల్దార్ వీరభద్ర నాయక్... బాధ్యతల స్వీకరణ



**దమ్ముపేట, సెప్టెంబర్ 23(మనం న్యూస్):** దమ్ముపేట తహశీల్దార్ వీరభద్ర నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. వీరిని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రావు జోగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అలాగే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే పాస్ బుక్కులు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవి సత్యనారాయణ పోతినేని శ్రీరామ వెంకట రావు, ముష్టిబండ సర్పంచ్ బత్తిన తిరుపతి రావు. తదితరులు పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా వినాయక నిమజ్జన మహోత్సవం..

## ...వారియర్స్, శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం..

**కరకగూడెం సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** కరకగూడెం మండలం వ్యాప్తంగా వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా యూత్ కమిటీ సభ్యులు నిర్వహించారు. కరకగూడెం, అనంతారం, సమత్ బట్టుపల్లి, వీరాపురం, బట్టుపల్లి, పోలకమ్మ తోగు, గ్రామాలలో వినాయక వేడుకలు ఐదు రోజులు నిర్విరామంగా అత్యంత భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించి 5వ రోజు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కరకగూడెం వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలంపాట నిర్వహించారు. 3000 రూపాయల కనీసం ధరతో ప్రారంభమైన వేలం పాట లో లడ్డు పదివేల రూపాయలు పలికింది. వారియర్స్ యూత్ కరకగూడెం, శ్రీరామ యూత్ బట్టుపల్లి ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవం నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద లడ్డు వేలం పాట నిర్వహించారు. చిన్న పెద్దలు యువకులు ముసలి వాళ్లు తేడా లేకుండా అందరూ డిజె సౌండ్స్ తో డప్పు వాయిద్యాల మధ్య గణపయ్యకు ఘనంగా వేడుకలు పలికారు.



## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

.. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారటీ ప్రసాద్



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అంగన్వాడీ టిచర్స్ అయాల సమ్మె ఏఐటియుసి మద్దతు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా దశాబ్దాలుగా అతి తక్కువ వేతనాలతో కట్టుబానిసల్లాగా వెట్టిచాకిరి చేస్తున్న అంగన్వాడీ ఆయాల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరటి ప్రసాద్ డిమాండ్ చేశారు. 13 వ రోజు సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పీఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్వాడీలకు 10 లక్షలు ఆయాలకు 5 లక్షలు చెల్లించాలని మరణ బీమా 10 లక్షలు తదితర సౌకర్యాలు కల్పించాలని అయన డిమాండ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ అంగన్వాడి యూనియన్ నాయకులు రెడ్డి అరుణ నాయకులు అరుణ వెంకటరమణ శ్రీదేవి రచన రజిని తదితరులు పాల్గొన్నారు.

# గణపతి పూజా కార్యక్రమానికి హాజరైన జారే



**దమ్మపేట, సెప్టెంబర్ 23(మనం న్యూస్) ః** మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న గణపతి విగ్రహాలను కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ శనివారం దర్శిచంకున్నారు. గండుగులపల్లి, లింగాల పల్లి, వెంకటాద్రి గూడెం, అప్పారావు పేట, మల్లారం కాలనీ, మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీ. దిబ్బ గూడెం కాలనీ.గుత్తావారిగూడెం గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ వాడె జయ శ్రీను ,లాలు, తిరుపతి రావు , వాడె నరసింహారావు , బుద్ధ రాజు పర్వతనేని ప్రసాద్ సుగసాని శ్రీధర్ బాబు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు , ప్రవీణ్, చిన్న శెట్టి మధు ,చింతలచెరువు వెంకటేశ్వరరావు శ్రీరాముల ప్రసాద్ , నాయుడు శ్రీను ,గత్తా రాజా సిరమళ్ళ శ్రీను ,సొంగా ఏసుమణి ,కొవ్వాలి వినోద్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నుండి పంచాయతీ కార్మికుల సమ్మె బాట



**దమ్మపేట, సెప్టెంబర్ 23(మనం న్యూస్) ః** మండలంలోని 31 పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు అక్టోబర్ 2 నుండి సమ్మెలోకి దిగనున్నట్లు శనివారం మండల పరిషత్ అధికారి కి నోటీసు అందచేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు గొర్రెపాటి బసవయ్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ మాట్లాడుతూ గతంలో పంచాయతీ కార్మికులు 34 రోజుల సమ్మె చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హామీతో సమ్మెను తాత్కాలికంగా విరమించారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు కూడా పంచాయితీ కార్మికుల గురించి పట్టించుకోలేదని, అందుకే అక్టోబర్ 2 నుండి మళ్లీ సమ్మెను కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు అన్నవరం సింగు రామకృష్ణ పెరుమళ్ళ రాంబాబు నాగమణి ఉదయ్ జ్యోతి నాగు జేమ్స్ తదితర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# మెయిన్ వర్క్ షాప్ ను తనిఖీ చేసిన సింగరేణి డైరక్టర్ (ఈ ఎం) సత్యనారాయణరావు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (మనంప్రతినిధి)ః** సింగరేణి కార్పొరేట్ పరిధిలో గల మెయిన్ వర్క్ షాప్ ను సింగరేణి డైరక్టర్ (ఈ ఎం) డి సత్యనారాయణరావు శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా మెయిన్ వర్క్ షాప్ లో తయారు చేసే కన్వేయర్ రోలర్లు, రూఫ్ సపోర్ట్ మెటీరియల్ ల ఉత్పత్తి ప్రక్రియను, చేపట్టే రక్షణ చర్యలను, లైటింగ్ తనిఖీ చేసి ఉత్పత్తి ని వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచించారు. కన్వేయర్ రోలర్స్ కోసం వినియోగించే విడిభాగాలను తనిఖీ చేసి వాటి మన్నిక విషయంలో తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి ఉపరితల, భూగర్భ గనుల ద్వారా ఉత్పత్తి చేసిన బొగ్గును కన్వేయర్ బెల్టుల ద్వారా రవాణా చేయుటలో ఉపయోగించే కన్వేయర్ రోలర్ల ను 50 శాతం మెయిన్ వర్క్ షాప్ లో ఉత్పత్తి చేస్తున్నామని, ఈ సంఖ్యను ఇంకా పెంచాలని, ముఖ్యంగా రక్షణతో కూడిన చర్యలను పాటిస్తూ ఉత్పత్తి చేయాలని తెలిపారు. 2021 సంవత్సరానికి గాను రక్షణ సూత్రాలు పాటించటం లో సింగరేణి వ్యాప్తంగా మెయిన్ వర్క్ షాప్ ద్వితీయ స్థానం సంపాదించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సంవత్సరం మొదటి బహుమతి పొందటానికి అందరూ సమిష్టిగా కృషిచేయాలని కోరారు. అక్టోబర్ 02 వ తారీఖు నుండి 31 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ల నందు ఈ స్వచ్ఛతా 3. కార్యక్రమం ద్వారా మెయిన్ వర్క్ షాప్ ఉన్న పరిసరాలను పరిశుభ్రపరచుకోని, సుందరికరించుకోవాలని, స్క్రాప్ ను కూడా తీసివేయాలని సూచించారు. అనంతరం మెయిన్ వర్క్ షాప్ లో పనిచేసే అప్రెంటిస్ విద్యార్థులతో తాము నేర్చుకున్న పనుల వివరాలను అడిగి



తెలుసుకుని వారి పనులలో నైపుణ్యం పెంచుకొనుటకు తగు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం (ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, జిఎం(ఈ ఎం) ట్రాన్స్పోర్ట్ ఎస్.జగన్ మోహన్ రావు, ఎస్ఓటుజిఎం (ఈ ఎం) కే.వి.రావు, డిజిఎం(ఈ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, ఎస్ఈ(ఈ ఎం) నరేష్ బాబు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, అప్రెంటిస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో అన్నదానం..



**గుండాల, సెప్టెంబరు 23(మనం న్యూస్) ః** మండల కేంద్రంలోని సాయన్నపల్లి రూట్ లో జార్జి నగర్ కాలనీలో యాసారపు తిరుపతి, విజయ దంపతుల ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానం ప్రారంభోత్సవానికి మానాల బ్రదర్స్ వెంకన్న, ప్రభాకర్, ఎంపీ ఓ వలి, సాయన్న ప్రారంభం చేశారు. అన్నదానాన్ని సుమారు 800 మంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పది అన్నారు. కమిటీ సభ్యులు మురళి, భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల స్వైరవిహారం

### భయాందోళనలో వాహనదారులు



**అన్నపురెడ్డిపలి, సెప్టెంబర్ 24(మనం న్యూస్) ః** మండలంలోని పల్లెల్లో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా చేరి విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసత్తున్నాయి .దుకాణాలు, హోటల్లు, స్కూల్ పరిసర ప్రాంతాల్లో సైతం వీధికుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో చిన్న పిల్లలు మహిళలు వృద్దులు భయాందోళన చెందుతున్నారు .రాత్రివేళల్లో రోడ్లపై మకాం వేసి ప్రయాణికులు పై దాడులకు తెగబడుతున్నాయని కొందరు గ్రామస్తులు తెలిపారు. రోడ్లపై తిరుగుతూ ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగు పెట్టిస్తున్నాయి. కుక్కలు కనబడితే చాలు ప్రజలు తీవ్రభయాందోళనకు గురైతున్నారు .గ్రామీణ ప్రాంతాల్లో వీధికుక్కల బెడదను పూర్తిస్థాయిలో నివారించేందుకు అధికారులు దృష్టి సారించాలని.ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలి



**పాల్వంచ, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః** పార్లమెంటు సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కలిగించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎస్ శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి సోమయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ కొలికపోగు వెంకటేశ్వర్లు వంగూరి ఆనందరావు దాసరి శ్రీను వంగూరి రామ్మూర్తి మిరియాల వెంకటేశ్వర్లు చెర్ల వెంకటప్పయ్య భోగిని సందీప్ దాసరి యాకయ్య తిరుపతయ్య దాసరి సారధి రంగాపూర్ శ్రీను నారపోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రవీంద్రభారతిలో చాకలి ఐలమ్మ 128వ జయంతి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** సెప్టెంబర్ 26 చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ మండలం సందెల రామాపురం గ్రామానికి చెందినటువంటి తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల జేఏసీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ ని ఈ వేడుకలకు కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ విషయంపై పోగుల లక్ష్మీనారాయణ స్పందిస్తూ 26వ తేదిన రవీంద్రభారతిలో 128వ చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇలాంటి కార్యక్రమానికి రజక జాతిలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని తెలంగాణ ప్రభుత్వం గుర్తుంచుకొని రజకులకు 250 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడంతోపాటు మోడరన్ ధోబి గాట్లు అంతేకాకుండా రజకులకు లక్ష రూపాయల రుణాలు ఇలా ప్రభుత్వం రజకులను అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం నుండి కన్వీనర్ గా ఎన్నుకొని ఆ కార్యక్రమానికి ఆహ్వానించిన తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కి బుర్ర వెంకటేశం కి అక్కరాజ శ్రీనివాసరావు కి బంజారా ఆంజనేయులుకి ధన్యవాదాలు తెలిపారు.

# మళ్ళీ బిజెపి దే అధికారం

**కేంద్ర ప్రభుత్వ పధకాలు ప్రతి పల్లెకు చేరుతున్నాయి**
**మాజీ ఎం పి గరికపాటి మోహనరావు**



**భద్రాచలం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** కేంద్రంలో మళ్ళీ బిజెపి అధికారాన్ని చేపడుతుందని, తెలంగాణలో కూడా ప్రజలు బీజేపీకి బ్రహ్మ రథం పడుతున్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి మోహనరావు పేర్కొన్నారు. శనివారం భద్రాచలంలో నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.భద్రాచలంలో మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యావతి గెలుపు ఖాయం అని ఆశాబావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పధకాలు దేశావ్యాప్తంగా ప్రతి పల్లెకు చేరుతున్నాయని, ప్రపంచ దేశాలు ప్రధాని మోడీ పాలనను కొనియాడుతున్నాయని ఆయన అన్నారు. భద్రాచలం యస్ కన్వెన్షన్ హాల్ నందు భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాథరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముందు గోదావరీ బ్రిడ్జి నుండి యస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వరకూ సుమారు 2500కార్యకర్తలతో ర్యాలీ గా వెళ్ళిసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, ఎక్స్ ఎంపీ చాడా సురేష్ రెడ్డి, ఎక్స్ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రం రాజు బెహరా, ఎస్ టి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్,జిల్లా కార్యదర్శి నాగబాబు, కణితి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సమానత్వం ఇంటి నుండే మొదలవ్వాలి

**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి**




**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 23 (మనంప్రతినిధి):** సమానత్వం అనేది ఇంటి నుండి మొదలవ్వాలని మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందున్న ఎక్కడో ఒక ఒకచోట వివక్షను ఎదుర్కొంటున్నారని న్యాయమూర్తి తెలిపారు. శనివారం బాలికల ఆశ్రమ పాఠశాల, పడమటి నర్సాపురం లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు.లింగ సమానత్వంలో పిల్లల వైఖరిని రూపొందించడంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తారని తెలిపారు. మహిళల హక్కులను ప్రోత్సహించే సామాజిక మార్పును తీసుకురావడానికి విద్యా అత్యంత శక్తివంతమైన సాధనాల్లో ఒకటని అన్నారు. బాల్య వివాహలు చట్టరీత్యా నేరమని, చదువుకున్న వయసులో వివాహ బంధం పేరుతో బందనం చేస్తున్నారని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో చేర్చుకోవడం చట్టరీత్య నేరమని అలా పాల్పడినట్లయితే కఠిన చర్యలు ఉంటారని తెలిపారు. విద్యార్థినిలు అత్యున్నత లక్ష్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, గాదే సునంద, మెందు రాజమల్లు, అసిస్టెంట్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, జూలూరుపాడు సిఐ పెద్దన్నకుమార్, ఎస్సై, ఆశ్రమ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, కానిస్టేబుల్ ఉపేందర్, పఖిర,జూనియర్ న్యాయవాది రమేష్, పి.ఎల్.వి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్పీఎస్సీ చైర్మన్,సభ్యులను బర్తరఫ్ చేయాలి

**..బియస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ**



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసి, వేల కోట్లకు అమ్ముకున్న గజదొంగలు ప్రభుత్వంలో ఉన్నారని నిగ్గు తేలాలంటే సీట్ కమిటీ వల్ల కాదని, ఈ కేసును సిబిఐ కి అప్పగించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే వీ రమణ ఆరోపించారు. గ్రంథాలయంలో విద్యార్థులతో మాట ముచ్చట కార్యక్రమంలో కె.వి రమణ మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న ఏకైక వ్యక్తి బహుజన్ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ అని తెలియజేశారు. అక్రమంగా పరీక్షలు నిర్వహించిన గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షల రద్దు కోసం ఆమరణ నిరాహార దీక్షల ద్వారా రద్దు చేయించి వారికి వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు ఆర్ఎస్పి అని గుర్తు చేశారు .తెలంగాణలో ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన ఘరానా దొంగ,మోసగాళ్ళు ప్రభుత్వంలో ఉన్నారని వీరిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, మీడియా ఇన్చార్జి పొడుతూరి రవీంద్ర ప్రసాద్ , గోదేటి వెంకటేశ్వర్లు, గాడిద ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాల అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (మనంప్రతినిధి):** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్/ మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు శనివారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేసారు. ఈ సందర్భంగా జిఎం ఎం.షాలెం రాజు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సి ఎండి ఆదేశాల మేరకు 6 మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియా లో 526 మంది కి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు, ఎస్ ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, ఏజిఎం ( ఫైనాన్స్) కే. సుమలత, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, డీజీఎం (సర్వే) ఎస్.సదానందం, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి.మాధవ్, సీనియర్ పిఓ జి.సంఘమిత్ర, జూనియర్ అసిస్టెంట్ ఆర్.ఇంద్రావతి, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్ పాల్గొన్నారు.

## గణనాథుని మండపం వద్ద ముస్లిం సోదరుల మహా అన్నదానం

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు శ్రీ సీతారామాలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద ఇల్లందు గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి ముస్లిం సోదరుడు ఎస్ కే. గౌస్ శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథునీ వద్ద అన్న పానీయాలు స్వీకరించారు.

## భద్రాచలం నెహ్రూ మార్కెట్లో ఘనంగా గణపతి మహోత్సవాలు

**ప్రతిరోజు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తులు**



**భద్రాచలం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్ ):** గత 37 సంవ త్సరాలుగా భద్రాచలం నెహ్రూ మార్కెట్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవపేతంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను మార్కెట్లోని ప్రముఖ వ్యాపారస్తుల నేతృత్వంలో నిర్వహించబడుతున్నాయి. ప్రతిరోజు నెహ్రూ మార్కెట్ లోని మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.తొలి రోజు వినాయక పూజ, ఉండ్రాళ్ళ పూజతో ప్రారంభమై శ్రీ ఆంజనేయ స్వామి అష్టోత్తర పారాయణాలు,గరిక పూజ, శ్రీకృష్ణ తులాభారం, కుంకుమ పూజ, పుష్పాలంకరణ, అష్ట లక్ష్మి అలంకరణ, అష్ట లక్ష్మల పూజ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు అత్యంత వైభవపేతంగా జరిగాయి. శనివారం చిన్నారుల చేత సరస్వతి పూజ, కూచిపూడి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ యొక్క కార్యక్రమాలను కమిటీ సభ్యులు కంభంపాటి సురేష్, బాఫ్న సంజయ్, ఆచంటి గుప్త, కంభంపాటి మనోజ్, పంచదార రాము, సుద్దాల మోహన్ మనోజ్ లతోపాటు, మార్కెట్లోని మహిళలు పాల్గొని దగ్గరుండి అంగరంగ వైభవంగా స్వామి వారికి ప్రత్యేక సేవలు నిర్వహిస్తున్నారు. స్థానిక నెహ్రూ మార్కెట్లో జరిగే కార్యక్రమాలకు భద్రాచలం పట్టణంలోని ప్రతిరోజు ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# 25న సుమారు 800 మంది పేదలకు ఇండ్ల స్థలాలు

## – కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (మనంప్రతినిధి):** 25 వ తారీకున సుమారు 800 మంది పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తానని కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వనమా అధికారులను వెంటబెట్టుకొని పాతకొత్తగూడెంలోని డబల్ బెడ్ రూంల ప్రక్కన గల 28 ఎకరాల స్థలాన్ని శనివారం పరిచీలించారు. ఒక్కొక్కరికి 75 గజాల స్థలాన్ని ఇవ్వగలమని, సుమారు 8 లక్షల రూపాయలు విలువ ఉంటుందని, ఈ 28 ఎకరాలలో అధికారులు యుద్ధప్రాతిపాదికన లే అవుట్ చేసి మార్కింగ్ ఇవ్వాలని వనమా అధికారులను ఆదేశించారు. ఈ నెల 25న అనగా సోమవారం ఉదయం 9 గంటలకు కొత్తగూడెం క్లబ్ కు రాగలరని ఎంఎల్ఏ వనమా విజ్ఞప్తి చేసారు. వచ్చిన లబ్దిదారులకు సౌకర్యాలు కూడా కలుగజేస్తామని, ఇంకా ఇండ్లు లేని పేదలు వుంటే వారికి కూడా త్వరలో స్థలాలను పంపిణీ చేస్తామని, ఎవ్వరూ అధైర్యపడవద్దని, ఇది ప్రజల ప్రభుత్వమని కెసిఆర్, కెటిఆర్ నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి పేదవానిని ఆదుకుంటామని ఎంఎల్ఏ వనమా తెలిపారు. ఎంఎల్ఏ వనమా వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు సుజాత, పరమేష్ యాదవ్, కోలాపురి ధర్మరాజు, బిఆర్ఎస్ నాయకులు ఎంఎ రజాక్, విజయకుమార్, నాగరాజు, పురుషోత్తం, తహసిల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమీషనర్, రఘు, టిపిఓ ప్రభాకర్, డిఇ రవి, ఎఈ రాము, మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ ని దొంగిలించిన ఏడుగురు అరెస్ట్

**భద్రాచలం,సెప్టెంబర్ 23 (మనం న్యూస్ ):** వారం రోజుల క్రితం భద్రాచలంలోని ఓల్ ఎల్ఐసి ఆఫీసు లైన్లో రూపాయలు లక్ష విలువచేసే బిఎస్ఎన్ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ ని దొంగిలించి,రాగిగా మార్చి అమ్ముకున్న కేసులో సీసీ కెమెరాల సహాయంతో పోలీసులు గుర్తించి ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. రాజమండ్రి కి చెందిన వేముల రమణయ్య, గుంజా వెంకన్న, వేముల దుర్గారావు, వేముల యేసు,వేముల కనకరాజు,వేముల ఎర్రయ్య లు అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్ కూలీలుగా పనిచేస్తుంటారు, దీనిని అవకాశంగా తీసుకొని తొర్రూర్ లో అబ్బోజు రమేష్ యొక్క గూడ్స్ వెహికల్ ని కిరాయికి తీసుకొని వారం రోజుల క్రితం అట్టి వాహనంలో ఆరుగురు వ్యక్తులు తొర్రూరు నుండి వారి యొక్క భార్యా పిల్లలతో భద్రాచలం కు వచ్చి ఓల్ ఎల్ఐసి ఆఫీసు లైన్లో గల బిఎస్ఎన్ఎల్ కేబుల్ వైరు రిపేరు ఉందని చెప్పి తవ్వి సుమారు 75 మీటర్ల కేబుల్ ని దొంగిలించడం జరిగింది. దాన్ని రాగిగా మార్చి తొర్రూరు లో రమేష్ అని వ్యక్తి కి అమ్మడం జరిగింది.భద్రాచలంలోనే కాకుండా గత ఐదారు నెలల నుండి ఇతర పట్టణాలలో కూడా ఈ విధంగా చేసినట్టుగా నేరం ఒప్పుకోవడం జరిగింది.ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేసి దొంగిలించిన కేబుల్ని రాగిగా మార్చి అమ్మగా వచ్చిన 70 వేల రూపాయలు నేరస్తుల వద్ద నుంచి రికవరీ చేయడం జరిగింది.




భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ నేరస్తులను అరెస్టు చూపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ మధు ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు
### స్వామి వారికి 108 ప్రసాదాలతో నైవేద్యం



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామ పంచాయతీ లో వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో సారపాక మెయిన్ రోడ్ నందు ఏర్పాటు చేసిన మండపం లో ఈ రోజు స్వామి వారికి 108 ప్రసాదాలతో నైవేద్యం పెట్టి భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వర్తకసంఘాౕ సభ్యులు,భక్తులు, స్థానికులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఆళ్లపల్లి భగత్ సింగ్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమాలు

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని భగత్ సింగ్ సెంటర్లో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద శనివారం రాత్రి ఆళ్లపల్లి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త అనుముల వెంకటేశ్వరరావు సువర్ణ దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణనాథుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించాడం జరుగుతుందని, ఈ అన్నదాన కార్యక్రమం వల్ల ప్రతి ఒక్కరికి అన్న పానీయాలు అందించడంతోపాటు ఆ గణనాథుని ఆశీస్సులు పొందడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు అబు నాగేష్, సంక ప్రభాకర్, తాళ్లపల్లి నాగేష్, బుర్ణ రాంబాబు, తాటికొండ



వెంకటాచారి, కొమరం వెంకటేశ్వర్లు, గ్రామస్తులు గ్రామ పెద్దలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలి ఐద్వార్ జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్) :** మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి డిమాండ్ చేశారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ జిల్లా స్థాయి జీపుజాత మండల కేంద్రంలో జరిగింది. గొల్ల బుజ్జమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ మణిపూర్ మారణ కాండ దృష్టిని మళ్లించడం కోసం వారిని మభ్యపెట్టి ధోరణి తో మహిళా బిల్లు తేకుండా మహిళల్ని మోసం చేసి ఓట్లు వేసే సరుకులుగా బిల్లును తీసుకొచ్చారని అన్నారు. బిల్లును వెంటనే అమలు చేయాలన్నారు. ఖమ్మం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అఫ్రోజ్ సమీనా, జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ జిల్లా నాయకురాలు మెరుగు రమణ అమరావతి సుమతి బిబి కవిత నాగమణి హేమలత ఇప్పుల పుష్పవతి గుర్రాల కలమ్మ బేబీ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను బింగి రమేష్ తుళ్లూరు నాగేశ్వరావు నాగటి సురేష్ నిర్సుల వెంకటేష్



ప్రజానాట్య మండల కార్యదర్శి గుండమల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

### మావోయిస్టు వారోత్సవాలు వేళ
### పోలీసుల హై అలర్ట్
### చర్ల ఏజెన్సీ వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత



**చర్ల, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** ఈ నెల 21 నుంచి 27 వరకు మావోయిస్టు 19వ ఆవిర్భావ వారోత్సవాలను జరపాలని చర్ల మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం కరపత్రాలు కలకలంరేపాయి. ఈ నేపథ్యంలో పోలీసులు హై అలెర్ట్ ను ప్రకటించారు. ఏజెన్సీ వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా పోలీసులు మావోయిస్టులను పట్టించిన వారికి రివార్డులు ఇస్తామని ప్రకటించారు.తాజాగా భద్రాచలం పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాలతో మావోయిస్టుల వివరాలతో కూడిన వాల్ పోస్టర్ను చర్ల సీఐ రాజగోపాల్ విడుదల చేశారు. ఇద్దరు మహిళా మావోయిస్టులతో సహా ఎనిమిది మంది మావోయిస్టుల, పేర్లతో కూడిన ఫొటోలు ముదరించి, వారి పై రివార్డు ప్రకటిస్తూ వీరిని పట్టించినవారికి ఆ రివార్డు మొత్తాన్ని అందిస్తామని ప్రకటిస్తూ గోడపత్రికలను విడుదల చేసారు.మావోయిస్టు ల సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. దీంతో మావోయిస్టుల కార్యకలాపాలకు బ్రేక్ వేసేలా పోలీసులు కొత్తకొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. ఇందులో భాగంగానే.. జిల్లా ఎస్పీ, ఏఎస్పీ స్థాయి అధికారులు ఏజెన్సీలోని మారుమూల పల్లెలను సందర్శించి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతంలోని ప్రజలను,మావోయిస్టులకు సహకరించొద్దంటూ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పాలేరు ఎమ్మెల్యే పై ప్రశంసలు కురిపించిన యువకులు



**తిరుమలాయ పాలెం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్) :** కందాల ఫౌండేషన్ ద్వారా ఎా లే ం ు నియోజకవర్గం లో గణపతి విగ్రహాలకు విరాళాలు అందజేస్తున్న కందాల దీప్తికి ఓ తీపి అనుభవం ఎదురయింది. తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో. కందాల దీప్తి పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గడ్డ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు. కందాల దీప్తిని అభినందిస్తూ పూలమాలతో స్వాగతం పలికారు. కందాల ఫౌండేషన్ ద్వారా కందాల ఉపేందర్ రెడ్డి నిరుపేద కుటుంబంలో ఉన్న యువకులకు పోలీస్ కోచింగ్ ఏర్పాటు చేశారని.. ఏంతో మంది నిరుపేద కుటుంబంలో ఉన్న యువతి యువకులకు సహాయం అందించారని అందులో మేము కూడా ఉన్నామని యువకుడు ఆనందంతో కందాల దీప్తికి ఆనంద భాష్పాలతో వివరించాడు. ఈ సందర్భం గా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ప్రభుత్వం నుండి వచ్చే అనేక సంక్షేమ పథకాల తో పాటు.. కందాల ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథడు ఉత్సవాలకు. ఆయన వంతుగా పదివేల రూపాయలు విరాళాలను అందిస్తున్నారని తెలిపారు. కందాల దిప్తి కి స్వాగతం పలికిన ప్రతీ ఒక్కరికీ కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బా షబోయిన వీరన్న బోడ మంగీలాల్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ స్టాలిన్ రెడ్డి ఆర్మీ రవి పోలె పొంగు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

మనం
మహబూబాబాద్

# ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి..: కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 23(మనం ప్రతినిధి):** ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికలకు చేస్తున్న ఏర్పాట్లను సంబంధిత అధికారులతోను ఎస్పీ చంద్రమోహన్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు నిర్మాణాలు చేపట్టేందుకు అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలన్నారు.మోడల్ పోలింగ్ స్టేషన్లను పిడబ్ల్యూడి ఓటర్ల ఎక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్లను 18 సంవత్సరాల ఓటర్లు ఎక్కువగా ఉన్న యువత పోలింగ్ స్టేషన్లను గుర్తించాలన్నారు.అదేవిధంగా ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బందికి కావలసిన వాహనాలను సమకూర్చాలన్నారు.డోర్నకల్ కు మరిపెడ లో ఉన్న అగస్టీన్ కళాశాల లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కై డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, మహబూబాబాద్ లో టి.ఎస్.సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కేంద్రాలు ఎంపిక చేశామని, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు మహబూబాబాద్ లోని టీఎస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఉంటుందన్నారు.ఎంసిఎంసి టీమును సిద్ధం చేయాలని డిపిఆర్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు అలివేలు నరసింహారావు తాసిల్దార్లు ఇమ్మానియేల్ సైదులు పవన్ ఈ డి ఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భద్రతే మా లక్ష్యం

## మహిళా ప్రయాణికుల కోసం అభయ అప్లికేషన్ : ఎస్పీ చంద్రమోహన్



**మహబూబాబాద్, బయ్యారం సెప్టెంబర్ 23(మనం న్యూస్):** జిల్లా ప్రజల భద్రతే మా లక్ష్యమని మహిళలకు అండగా జిల్లా పోలీస్ భరోసా అని మహిళా ప్రయానికుల భద్రతకు కొరకు అభయ అప్లికేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అన్నారు. మహిళల రక్షణకై మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో శనివారంనాడు స్థానిక శ్రీ కోదండరామ ఫంక్షన్ హాల్ ఆవరణలో మహిళలకు అత్యవసర సమయాల్లో రాత్రి పగటిపూట ప్రయాణాల్లో ఆటోలు క్యాబ్లో ప్రయాణించే వారు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదం తో అభయ (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ ను మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ జి.చంద్రమోహన్ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా పోలీస్ పరిధిలో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు సురక్షితంగా పూర్తి రక్షణ తో ప్రయాణించేందుకు ఈ యాప్ ను ఆవిష్కరించడం జరిగిందని ఆపద సమయంలో అభయ్ యాప్ ను సద్వినియోగం చేసుకొని జరగబోయే ప్రమాదాలు నివారించవచ్చనని ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆటకట్టించేందుకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ పరిధిలో వాహనాలకు క్యూ ఆర్ తో కూడిన యూనిక్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఆటోలకు క్యూఆర్ కోడ్తో మహిళల భద్రతకు భరోసా కలుగుతుందని ఎస్పీ అన్నారు. మహిళలు ఏ సమయంలోనైనా సురక్షితంగా ప్రయాణించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రయాణికులను ఆటో డ్రైవర్లు తప్పుదోవ పట్టించిన మార్గం మళ్లించిన అసభ్యంగా ప్రవర్తించిన, మద్యం తాగి వాహనం నడిపిన నిబంధన విరుద్ధంగా ఎక్కువ మందిని ఎక్కించుకున్న ప్రమాదకర డ్రైవింగ్ చేసినట్లు అనిపించిన వెంటనే మీ మొబైల్ ఫోన్ లో అభయ్ అప్లికేషన్ ఓపెన్ చేసి ఆయా వాహనాల్లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేయాలని వెంటనే మీరు ప్రయాణిస్తున్న వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కి చేరుతుందని పోలీస్ సిబ్బంది అప్రమత్తమై వాహనాన్ని ట్రేస్ చేసి దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తారని అన్నారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని ఆకతాయిల పని పడతారు ఇలా జరగబోయే నేరాలను కట్టడి చేయడంలో ఈ అప్లికేషన్స్ కీలకంగా పనిచేస్తుందని ఎస్పీ అన్నారు.ఆధునిక సాంకేతిక క్యూఆర్ కోడ్ ఉండడం వల్ల డ్రైవర్లు తప్పు చేసేందుకు సైతం భయపడతారని ప్రయాణికులకు సైతం సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుమని నమ్మకం కలుగుతుందన్నారు.ఈ యాప్ ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల మహిళల భద్రత విషయంలో కీలకమైన క్యూఆర్ కోడ్ను ఆటోవాలాలు పక్కాగా వినియోగించేలా చర్యల్ని తీసుకోవడం జరుగుతుందని ఆటో నంబరుతో పాటు వాహన చోదకుడికి సంబంధించిన పూర్తి వివరాలను అనుసంధానించిన క్యూఆర్ కోడ్ను అందచేయడం జరిగిందన్నారు. ఆటోవాలాలు వాటిని తమ సీటు వెనుకభాగంలో ప్రయాణిస్తున్న వారికి కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు.క్యూఆర్ కోడ్ యూనిక్ నెంబర్ ఇవ్వడం వలన క్యుఆర్ కోడ్ విధానంలో ఆటో యజమాని డ్రైవర్ కి సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య,మహబూబాబాద్ డిఎస్పి సత్యనారాయణ ,గార్లబయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబురావు, మహబుబాబాద్ రురల్ సి ఐ రమేష్, గూడూరు సి ఐ ఫనిండెర్ ,డోర్నకల్ సి ఐ ఉపెంధర్,ఎసిబి రమాకాంత్ ,బయ్యారం ఎస్ఐ జి ఉపేందర్, గార్ల ఎస్ఐ బి.వెంకన్న జిల్ల ఎస్సైలుపోలీస్ లు, సిబ్బంది రెండు మండలాల మహిళా సంఘాల మహిళలు ,విద్యార్థులు ఆటో డ్రైవర్లు ,ప్రజలు పాల్గొన్నారు .

# ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**గార్ల సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ మూడు శివాజీ చౌహన్ పేర్కొన్నారు.శనివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ రైల్వే స్టేషన్ బస్టాండ్ ప్రాంగణాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి శ్రవధానం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా గ్రామంలోని పరిశుభ్రతపై పట్టణ పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వచ్ఛతహిసేవ కార్యక్రమాలు 16 రోజులు నిర్వహించబడతాయని ప్రతిరోజు ఒక కార్యక్రమం ఉంటుందని శనివారం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించామని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చెత్తకుండీలు ఉపయోగించాలని, చెత్తను రోడ్లమీద పడేయకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ఎంపీ ఓ రజిని ఎంపిటిసి రమేష్ కో ఆప్షన్ సభ్యులు ఖదీర్ గ్రామపంచాయతీ సిబ్బంది పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 25న కాళోజీ అవార్డు గ్రహీత జయరాజుకు సన్మానం : కలెక్టర్



**మహబూబాబాద్, సెప్టెంబర్,23(మనం ప్రతినిధి):** కాళోజీ అవార్డు గ్రహీత జయరాజుకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న జయరాజ్ సన్మాన కార్యక్రమానికి మంత్రులు ఆహ్వానితులుగా పాల్గొంటారని , సాహితీ ప్రియులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ సహకార శాఖ అధికారి ఖుర్షీద్, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ఇంటర్ విద్య శాఖ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా కార్యకలాపాలు వేగవంతం చేయాలి...

ఓటరు జాబితా కార్యకలాపాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం మహబూబాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమ తీరును అడిగి తెలుసుకున్నారు.వారుచేపడుతున్న జాబితాపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఫారం-6,7,8 ప్రగతిని వేగవంతం చేసి నివేదిక ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, తహశీల్దార్ ఇమ్మనియెల్, డిటి గణేష్, నాగరాజు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేకొత్తపల్లి శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

## పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



**పెద్దవంగర, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** మండలంలోని వడ్డకొత్తపల్లి శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి హాజరై గణపతి యొక్క తీర్థప్రసాదాలను భక్తులకు వడ్డించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, నాయకులు బారాజు ఉపేందర్, పాక అనిల్ కుమార్, ఎర్ర గొర్ల రమేష్, వెల్మ బీరన్న, సింగిటపు రమేష్, స్వర్గం రమేష్, వెల్మ అఖిల్, ప్రశాంత్, మేకల రాము, లక్ష్మణ్, కుమ్మరి వంశీ, తుర్క ప్రశాంత్, సందీప్, రిషికేష్, శోభన్ బాబు, రామ్ చరణ్, పద్మశాలి బజార్ మహిళా సభ్యులు అహల్య, అరుణ, జ్యోతి, అనూష, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లిలో ఉరివేసుకొని వ్యక్తి మృతి..



**దంతాలపల్లి, సెప్టెంబర్23(మనం న్యూస్):** మండలకేంద్రం లో గాడుదుల బాలకృష్ణ 38 అనే వ్యక్తి అద్దె ఉంటున్న ఇంటిలో ఫ్యాను కు ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది,వివారాల్లోకి వెళితే గాడుదుల బాలకృష్ణ అనే వ్యక్తి,పెద్దనగారం గ్రామానికి చెందినట్లు గా తెల్సింది గత కొంత కాలంగా దంతాలపల్లి లో ఇల్లు కిరాయికి తీసుకొని ఉంటున్నాడు,అనుకోకుండా శనివారం ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందునట్లు కనిపించడం తో పోలీస్ లకు సమాచారం అందించగా దంతాలపల్లి ఎస్సై రమేష్ బాబు వెల్లి పరిసగిలించి నట్లు తెలియజేసారు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేసారు మృతుడి కి ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నట్లు తెలిసింధి,మృతికి కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు

# డోర్నకల్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

**– యువతకు, రైతాంగానికి భరోసా ఇస్తా – కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నా**
**–టికెట్ రాకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా**
**– కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్**
**– భవిష్యత్తుకు భరోసా పేరుతో ఐదు పథకాల ప్రకటన**



**మరిపెడ,సెప్టెంబర్ 23(మన న్యూస్)**:డోర్నకల్ నియోజకవర్గం లోని మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే రాజకీయాల్లోకి వచ్చానని కిసాన్ పరివార్ అధినేత,కాంగ్రెస్ నాయకుడు ననావత్ భూపాల్ నాయక్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో శనివారం పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా భూపాల్ నాయక్ మాట్లాడుతూ నూటికి నూరు శాతం కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అనివార్య కారణాల వల్ల టికెట్ రాకపోయినా నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా డోర్నకల్ అసెంబ్లీ బరిలో ఉంటానని స్పష్టం చేశారు.భవిష్యత్ భరోసా పేరుతో తన స్వంత మ్యానిఫెస్టోను ఆయన ప్రకటించారు.నియోజకవర్గంలో తానే సొంతంగా సాఫ్ట్ వేర్ కంపెనీని ఏర్పాటుచేసి స్థానిక నిరుద్యోగ యువతకు రెండు వందల ఉద్యోగాల కల్పిస్తానని తెలిపారు. పామాయిల్ ప్లాంట్ ఏర్పాటు, రైతాంగానికి మంచి ధర వచ్చేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుచేసి రైతుల కష్టాలను తీర్చేందుకు ప్రయత్నిస్తానని వివరించారు.డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న డిగ్రీ, జూనియర్ కళాశాలల ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానన్నారు.ప్రజారోగ్యం మెరుగు పరిచేందుకు ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు వంటి పంచసూత్రాల కరపత్రాన్ని నాయకులతో కలసిఆవిష్కరించారు.నియోజక వర్గంలో మూస రాజకీయానికి కొత్త రూపు తీసుకొస్తానన్నారు.నియోజకవర్గంలో మొత్తం ఇరవై అయిదు వందల మంది యువకులు తన సైన్యంలో భాగంగా బూత్ స్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు.ఏదేమైనా ఈ ఎన్నికల్లో విజయం తనదేనని ధీమా వ్యక్తంచేశారు .ఈ సందర్భంగా నియోజవర్గంలోని అన్ని మండలాల ఇంచార్జులకు ట్యాబ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డివై గిరి, అచ్యుతరావు,జెర్రిపోతుల రంగన్న గౌడ్, సురేష్, విష్ణు, భీమా నాయక్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**– భారాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి**

**మరిపెడ, సెప్టెంబరు 23(మన న్యూస్):** ఉన్నతమైన చదువులతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ నవరాత్రి ఉత్సవాల ఆర్గనైజర్ రేసు సత్తిరెడ్డి,సునీత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సరస్వతి పూజలో నరేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసు నుండి పిల్లలు చదువుల్లో రాణించాలన్నారు. అప్పుడే వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు.గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడంతో కాలనీల వాసుల మధ్య స్నేహభావం పెంపొంది, ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు,మెంచు అశోక్, వెర్మరెడ్డి కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ ,విష్ణువర్ధన్ రెడ్డి, దూగుంట్ల వెంకన్న, సురేష్, కరుణాకర్ రెడ్డి ,వి రాంబాబు, యాదగిరి, సత్యనారాయణ, ట రవికుమార్, నిరంజన్ రెడ్డి ,యాదయ్య, సల్మాన్, భద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారు పేరు రాంసింగ్

**నిరుపేదలకు అండగా నిలుస్తు సహాయం.**



**గార్ల, సెప్టెంబర్ 23(మనం న్యూస్):** గార్ల మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన గంగావత్ రాంసింగ్ సహాయమంటు తనకాడికి వచ్చిన శరణార్థులకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తు మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్నారు. శనివారం స్థానిక కృష్ణతార ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాంసింగ్ మాట్లాడుతూ తనకు పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన తన స్నేహితుడేనని తనన చదివించి ఇన్కాంమ్ ట్యాక్స్ అధికారిగా చేశారన్నారు.అప్పటి నుండి తన స్నేహితుడిని ఆదర్శంగా తీసుకొని నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తు చేదోడు వాదోడుగా ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టిన ఊరుకే కాక నియోజకవర్గ స్థాయిలో ఆపదలో ఉన్న నిరుపేదలకు లక్షల్లో ఆర్థిక సహాయం చేస్తు ఆదుకుంటు మనసున్న మహారాజుగా ప్రజల మన్ననలను పొందుతున్న రాంసింగ్ ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తే తన సేవలు నిరుపేదలకు మరింత చేరువ అవుతుందని ఇలాంటి దాన గుణం గల రాంసింగ్ రాజకీయాలకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**గూడూరు, సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** గూడూరు మండల కేంద్రంలోని చంద్రునికి చెందిన రెంటాల నాని భార్య రెంటాల రజిత గతవారం కిందట అనారోగ్యంతో మరణించారు. దీనిని తెలుసుకున్న రిటైర్డ్ టీచర్ నాయిని వెంకటేశ్వర్లు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పి 50 కేజీల బియ్యాన్ని అందించారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఏ పేద కుటుంబాలలో అన్యాయం జరిగిన కూడా తన వంతు సహాయం అందిస్తున్నారు. దళిత కుటుంబంలో ఆణిముత్యం నాయనీ వెంకటేశ్వర్లు అని, పలు రాజకీయ పార్టీలు నాయకులు అతనిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాలమానుడు జిల్లా నాయకులు చీదురు వెంకన్న, నీలం సతీష్, బత్తుల యాదగిరి, భక్తుల సురేష్, వెంకన్న, సాంబయ్య, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ కులాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

**రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు కిషోర్ రెడ్డి**



**తొర్రూర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్ కు చెందిన పోలేపల్లి రమేష్ ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకానికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం అర్హుడుగా గుర్తించి బిసి బంధు పథకాన్ని లక్ష రూపాయల చెక్కును విడుదల చేశారు. శనివారం రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ మెంబర్ రామసహాయ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి రమేష్ కి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ కులాల సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చేతి వృత్తుల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టి బీసీలను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా మధ్యతరగతి బీసీ కుటుంబాలు కొంతవరకు ఆర్థికపరమైన ఇబ్బందుల నుండి ఉపశమనం పొందటానికి ఉపయోగపడునని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేర్పుల ఆమని ఐలయ్య,ఉప సర్పంచ్ రామలింగం,మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీనాయకులు అనిల్ రెడ్డి,రెడ్యా,కిషన్, సోమేశ్,రవి



# గణపతి నవరాత్రులు సందర్భంగా భక్తులకు అన్నదానం

**కురవి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్) :** కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని పూర్ణచందర్ రెడ్డి సోమప్ప నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరు పిచ్చి రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నందిగామ రామకృష్ణారెడ్డి మోహన చారి మధు కరుణాకర్, ఉప సర్పంచ్ లింగన్న వీరమల్లు వెంకన్న లక్ష్మణ్ మాజీ సర్పంచ్ వెంకన్న పాల్గొన్నారు.

# వేస్ట్ టు వండర్ లో భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**

**తొర్రూర్, సెప్టెంబర్ 23( మనం న్యూస్):** వేస్ట్ టు వండర్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి తో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పనికిరాని వస్తువులతో నూతన ఆవిష్కరణలు తయారుచేసి ఈ నెల 27వ తేదీ లోగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలన్నారు ఎంపికైన వారికి ఈనెల 30న ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. వివరాల కోసం 8186824749 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు.వార్డ్ కౌన్సిలర్లు గుగులోత్ శంకర్. నాయకులు దొంగరి శంకర్. కర్నే నాగరాజు. బిజ్జాల అనిల్. ధారావతు జై సింగ్. తూర్పాటి రవి. పేర్ల జంపా పాల్గొన్నారు.

